జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# స్టేట్ రౌండప్
STATE ROUNDUP

సోమవారం | 30 | జూన్ | 2025 | పేజీలు: 09



## ఉజ్జయిని మహంకాళి రథాల ఊరేగింపు ప్రారంభం..

### మహంకాళి మాతకు పూజలు చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తిరుమలగిరి జూన్ 29 (ప్రజాజ్యోతి): సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి రథాల ఊరేగింపు కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి,హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి,ఎంపి లకు ఆలయ పూజారులు,ఆలయ కమిటీ సభ్యులు వేద మంత్రోచ్చారణలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు జాతరకు వచ్చే భక్తులకు ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాచీన ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరను అంగరంగ వైభవంగా ..మిగతా 2లో



## క్రీడలతో మానసిక ఉల్లాసం

### గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా

### రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**చేవెళ్ల, జూన్ 29(ప్రజా జ్యోతి):** క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ క్రీడ మైదానంలో ఏఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మెల్యే కాలే యాదయ్య , జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధు సూదన్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతలో ..మిగతా 2లో

## రాష్ట్ర కాంగ్రెస్ వికలాంగుల విభాగం ఇన్చార్జిగా అంగోత్ వెంకటేష్

### వికలాంగుల విభాగాన్ని మరింత బలోపేతం చేస్తా

### నియామక ఉత్తర్వులు జారీ చేసిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



యాచారం, జూన్ 29 (ప్రజాజ్యోతి): వికలాంగుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వికలాంగుల విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ వికలాంగుల విభాగం అదనపు బాధ్యతల ఇన్చార్జి అంగోత్ వెంకటేష్ పవార్ అన్నారు. తక్కల్లపల్లి తండాకు చెందిన వెంకటేష్ రాష్ట్ర కాంగ్రెస్ వికలాంగుల విభాగం అదనపు బాధ్యతల ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ మాట్లాడారు. జూలై 4న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సభకు ..మిగతా 2లో

## 50లక్షల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభం

### అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, బోర్డు సభ్యురాలు...



**తిరుమలగిరి జూన్ 29 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజక వర్గం లోని 6వ వార్డులో ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు ఆదివారం 50లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. తాడ్‌బండ్ హనుమాన్ ..మిగతా 2లో

## హిందూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు



### సనత్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్

**తిరుమలగిరి జూన్ 29 (ప్రజాజ్యోతి):** దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రసూల్ పురలోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం నిర్వహించిన మహా కుంభాభిషేకం పూజల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం నూతనంగా ..మిగతా 2లో

## ఉజ్జయిని మహంకాళి రథాల ఊరేగింపు ప్రారంభం



మొదటి పేజీ తరువాయి...

కన్నుల పండుగగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.ఆయన వెంట రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,,కార్పొరేటర్ కోట నీలిమ,రాంగోపాల్ పేట కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్,సీతాఫల్ మండి కార్పొరేటర్ హేమ శ్యామల,ఈఓ మనోహర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## హిందూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు..



మొదటి పేజీ తరువాయి...

నిర్మించిన ఆలయ ముఖద్వారాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహనకు,ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించి 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘురాం,ప్రధాన కార్యదర్శి శ్యాం, కుమార్ ముదిరాజ్,టిఎన్ ప్రవీణ్,దేవులపల్లి శ్రీనివాస్,మహేష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ వికలాంగుల విభాగం ఇన్చార్జిగా అంగోత్ వెంకటేష్

మొదటి పేజీ తరువాయి...



కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే హాజరుకానున్నట్లు చెప్పారు. బహిరంగ సభకు భారీ ఎత్తున తరలేలా వికలాంగులను సన్నద్ధం చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని వికలాంగుల సమస్యలు, హక్కులపై పూర్తి నివేదికను రూపొందించి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు నివేదిస్తామన్నారు. ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతల్ని నమ్మకంతో నెరవేరుస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన టిపిసిసి పెద్దలకు, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

మొదటి పేజీ తరువాయి...

శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని చెప్పారు. ఈ టోర్నమెంట్ స్థానిక క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తుందని, ఏఎంఆర్ ట్రస్ట్ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఏఎంఆర్ ట్రస్ట్ ను మంత్రి అభినందించారు.




ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ షాబాద్ దర్శన్ , గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, చంద్రా రెడ్డి, ఎంపీటీసీలు గుండాల అశోక్ , కుమ్మరి చెన్నయ్య రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50లక్షల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

దేవాలయం ప్రాంతంలోని చందులాల్ బౌలి కాలనీలో సిసిరోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆదివారం ఎమ్మెల్యే,బోర్డు సభ్యురాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాబోయే వర్షాకాలం ముందున్న నేపథ్యంలో స్థానికులకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సంబందిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.తమ కాలనీలో సిసిరోడ్డు,డ్రైనేజీ పనులను ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన స్థానికులు ఎమ్మెల్యేను సన్మానించారు.అదేవిదంగా బోర్డు సభ్యురాలు మాట్లాడుతు స్థానిక కాలనీ వాసులు కోరినట్లు పార్కు,కమ్యూనిటీ హాల్ ల అభివృధి కోసం స్థానిక ఎమ్మెల్యే,ఎంపి ల సహకారంతో నిర్మాణాలు చేపడతామని అన్నారు.రానున్న రోజుల్లో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సహకారంతో



కంటోన్మెంట్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆమె పేర్కొన్నారు.త్వరలోనే మిగతా వార్డులలో కూడా దశలవారీగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కేశవ్ రెడ్డి,బాణాల శ్రీనివాస్ రెడ్డి,బిజెపి వార్డు అధ్యక్షులు ప్రతీక్ జైన్,వార్డు మాజీ అధ్యక్షులు అజయ్,అభిలాష్,నరేందర్,అంజలి,సునీత,స్వరూప,అనురాధ సాయి,నరేష్ జైన్,గౌతం జైన్,శ్రవణ్ కుమార్,ముర్గేషన్,నర్సింగ్ రాజ్,తిరుపతి,రాజు జైన్,దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు**

**వివరాలు వెల్లడించిన డిటి ఎఫ్ బృందం**

**తాండూర్ జూన్ 29ప్రజా జ్యోతి :-** తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో ఆ వ్యక్తి గంజాయి వ్యక్రేస్తుగా ఎక్సైజ్ పోలీసులు, డిటి ఎఫ్ టాస్క్ ఫోర్స్ బృందం మొక్కుబడిగా దాడి చేసి





పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ పోలీసులు మాట్లాడుతూ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కే .విజయభాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో శనివారం రోజు తాండూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి నిషేధిత గంజాయిని ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తు అమ్మకాలు కూడ చేస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా డీటీఫ్ బృందం దాడులు నిర్వహించి కోట్పల్లి మండలం లోని మోత్కూర్ గ్రామంలో ఎండు గంజాయి నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు అక్కడ సోదాలు చేయగా ఒక వ్యక్తి వద్ద 243 గ్రాముల ఎండు గంజాయి లభించినదని చెప్పారు. వివరాల్లోకి వెళితే కోటపల్లి మండలం బార్వాద్ గ్రామానికి చెందిన శశివర్ధన్ గౌడ్ తండ్రి ప్రభాకర్ గౌడ్ 25 సంవత్సరాల వ్యక్తి ని అదుపులోకి తీసుకుని అట్టి వ్యక్తి వద్ద లభించిన మొబైల్ ఫోన్ ను పరిశీలించగా సుమారు 10 మంది వ్యక్తులకు ఎండు గంజాయిని విక్రయించినట్లు గుర్తించామన్నారు. అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై బి .ప్రేమ్ కుమార్ రెడ్డి తెలిపినారు. అదేవిధంగా అక్రమంగా గంజాయిని విక్రయించడం కలిగి ఉండడం కూడ చట్ట రీత్యా నేరం కావున ఎటువంటి మాదకద్రవ్యాలను కలిగి ఉన్నట్లు గుర్తించితే అట్టి సమాచారాన్ని ఈ కింద తెలిపిన సెల్ నంబర్స్ కి సమాచారం ఇవ్వ వల్సింది గా కోరారు. ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇచ్చిన మీ వివరాలను గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.మాధక ద్రవ్యాల నివారణకు తెలంగాణ ప్రభుత్వం, వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు.కాంటాక్ట్ నెంబర్ 7330844835 పి ఈ ఐ డీటీఫ్, వికారాబాద్,8247687223 ఇట్టి దాడుల్లో సిబ్బంది హన్మంతు, రవికిరణ్, మహేందర్, కుమార్ ఉన్నారు.

# సమాజంలోని పేద విద్యార్థులకు అండగా నిలవాలి

**బోర్డు మాజీ ఉపాధ్యక్షులు**

**జంపన ప్రతాప్.....**

**విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న జంపన ప్రతాప్.**

**తిరుమలగిరి జూన్ 29 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు గత 10సంవత్సరాలుగా ప్రముఖ సామాజిక సంఘ సేవకులు గౌతం కటారియా కుటుంభ సభ్యులు అండగా ఉంటు విద్యను ప్రోత్సహిస్తుండడం అభినందనీయం అని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేకంగా అభినందించారు.ఆదివారం న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ లో గౌతం జైన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన



ముఖ్య అతిథిగా హాజరై పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దాతలు ప్రభుత్వ పాఠశాలలను దత్తత చేసుకొని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు బాసటగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభ్యులు దిశా జైన్,రాజేష్ కటారియా,

సుమిత్ కటారియా,శౌర్యా కటారియా,బస్తీ అధ్యక్షుడు అశోక్ కుమార్,వరదరాణి,వరప్రసాద్,శశి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై మహా న్యూస్ అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలి

**చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు**

**పెద్దోళ్ల ప్రభాకర్**

**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి):** జర్నలిజం ముసుగులో కేటీఆర్ పై మహా న్యూస్ ఛానల్ అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలని చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశ ంలో ఆయన మాట్లాడుతూ...ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై దురుద్దేశపూర్వకంగా అసత్య వార్తలు ప్రసారం చేసిన మహా టీవీ న్యూస్ ఛానల్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేటీఆర్ పై మహా న్యూస్ ఛానల్ యాజమాన్యం వ్యక్తిగతంగా విషం



చిమ్ముతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు కథనాలు మహా న్యూస్ ఛానల్ ప్రసారం చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ పై కేటీఆర్ కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన వ్యక్తిగత దాడులను ప్రచారం చేస్తూ రాజకీయ ఎజెండను ముందుకు తీసుకెళుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీల అమలు 420 ల హామీల నుంచి ప్రజల దృష్టి మార్చేందుకు రేవంత్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. పత్రికలు మీడియా ఛానల్ లు ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉండాలి తప్ప ప్రభుత్వాన్ని సమర్థిస్తూ ప్రతిపక్షాన్ని టార్గెట్ చేయడం కరెక్టు కాదన్నారు. కెసిఆర్ కేటీఆర్ పై తప్పుడు ప్రచారాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి**

**బిఆర్ అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ఠాపన కోసం లక్ష విరాళం అందజేసిన వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి):** ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివారని బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమం కొరకు చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి కుమారుడు బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి లక్ష రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఆ మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం వైభవ్ రెడ్డిని శాలువాతో తంగడపల్లి గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జయసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, తంగడపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గంటా చక్రపాణి ని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

**పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవస్థాపక చైర్మన్ గంట చక్రపాణి కలిసిన నాయకులు.**



**తిరుమలగిరి జూన్ 29 (ప్రజా జ్యోతి)** విద్యావేత్త,ప్రజా మేధావి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవస్థాపక ఛైర్మన్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గంటా చక్రపాణి ని ఆయన కార్యాలయంలో ఎం ఎస్ పి రాష్ట్ర కో ఆర్డినేటర్,ఇంజం వెంకటస్వామి మాదిగ, హైదరాబాద్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వక ంగా కలిసారు.ఈ సందర్బంగా వారు ఆయనతో మాట్లాడుతు మాదిగ విద్యార్థులకు,ఉద్యోగులకు,విద్యా ఉద్యోగ అవకాశాలలో ఎస్ సి వర్గీకరణ సంపూర్ణంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు ఇటిక శ్రీకిషన్ మాదిగ,కొండ్ర శివ కూమర్ మాదిగ,పల్లి పెంబర్తి బాబేందర్ లు ఉన్నారు.

## 2క్వింటాలు అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం

**తిరుమలగిరి జూన్ 29 (ప్రజా జ్యోతి)** రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న తక్ లక్ష్మణ్ సింగ్ అనే వ్యక్తి ని బోయినపల్లిలోని డైరీ ఫాం రోడ్ సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు టిఎస్ 08యుజె 7813బొలెరో వాహనంలో సుమారు 2క్వింటాలు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నాడని,ఈ రేషన్ బియ్యాన్ని మేడ్చల్ కు చెందిన మోసిన్ అనే వ్యక్తికి విక్రయిస్తున్నట్లు తెలిపారు.నిందితుడు బోయినపల్లిలోని పలు ప్రాంతాల నుండి రేషన్ బియ్యాన్ని అక్రమంగా కిలో10రూపాయలకు కొనుగోలు చేసి మరో నిందితుడికి కిలో 20రూపాయలకు విక్రయించి సులభంగా డబ్బు సంపాదించేవాడని తెలిపారు.నిందితుని వద్ద నుండి రేషన్ బియ్యం,వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మరో నిందితుడు పరారిలో ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వర్సిటీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న ఎక్సలెన్సియా

**అజీజ్ నగర్ డెక్కన్ అరేనా గ్రౌండ్‌లో ఉత్సాహంగా సాగిన ఫైనల్స్**



**హైదరాబాద్, జూన్ 29 (ప్రజా జ్యోతి) :** డెక్కన్ అరేనాలో జరిగిన వర్సిటీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్–25లో ఎక్సలెన్సియా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ గార్డియంను ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. దాదాపు 1,000 మంది అభిమానుల కోలాహలం మధ్య జరిగిన ఈ మ్యాచ్ భారతదేశ పాఠశాల క్రీడల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఆట మొదట్లో గార్డియం ఆధిపత్యం చూపించినా, ఎక్సలెన్సియా పట్టుదలతో నిలబడి, మొదటి సగంలో గోల్స్ పడకుండా 0–0తో ముగించింది. సగం సమయం విరామంలో ఒక అద్భుతమైన వాతావరణం కనిపించింది– ప్రత్యక్షంగా విద్యార్థుల బ్యాండ్ ప్రదర్శన, స్వచ్ఛంద సంస్థలు పెట్టిన ఆహార స్టాల్స్, ఉత్సాహంగా ఉన్న ప్రేక్షకుల సందడితో స్టేడియం ఒక పండుగలా మారిపోయింది. ఆపై 58వ నిమిషంలో, నిమిష్ 30యార్డ్ దూరం నుంచి కొట్టిన అద్భుతమైన షాట్ స్టేడియంను ఉర్రూతలూగించింది. ఆ ఒక్క గోల్‌తో ఎక్సలెన్సియా 1–0తో విజయాన్ని ఖాయం చేసుకుంది. చివరి విజిల్ మోగగానే, మూడు నెలల క్రితం క్వాలిఫైయర్స్ నుండి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఎక్సలెన్సియా ఛాంపియన్‌లుగా కిరీటం అందుకోగానే అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. మ్యాచ్ అనంతరం నిమిష్‌కు బ్యాలన్ డి'ఓర్(బాలన్ డి' ఆర్), గోల్డెన్ బూట్ అవార్డులు లభించాయి. అభిమానులు రాత్రంతా నిమిష్ పేరుతో విజయ నినాదాలు చేశారు. ఇది కేవలం ఒక చివరి ఆట మాత్రమే కాదు, వర్సిటీ అనే ఒక కొత్త క్రీడా ఉద్యమం ఆవిర్భావం అని చెప్పొచ్చు.

# ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిలో ప్రజలకు వివరించాలి

**చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ మల్లారెడ్డి**

**కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై అత్తాపూర్ డివిజన్‌లో కరపత్రాల పంపిణీ**






**రాజేంద్రనగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిలో ప్రజలకు వివరించాలని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ మల్లారెడ్డి పేర్కొన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానిగా 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వివరిస్తున్న బిజెపి నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ అయ్యాక దేశ భద్రతపై ప్రత్యేక దృష్టి దేశాన్ని తిరుగులేని శక్తిగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసేలా ప్రధాని నరేంద్ర మోడీ కొనసాగుతుందన్నారు. దేశభద్రతే కాకుండా దేశంలోనే ప్రతి పేదవాడికి అభివృద్ధి పొలాలు అందాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేరుగా పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పేదవాడికి ఉచిత బియ్యం పంపిణీ, ఆయుష్మాన్ భారత్, రైతులకు పెట్టుబడి సహాయం, కేంద్రీయ విద్యాసంస్థల తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రైల్వే స్టేషన్ల రూపురేఖలు మార్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు మార్చి అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీటిలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతోనే అమలు అవుతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొమురయ్య, నాయకులు సుధాకర్, రాజశేఖర్, విజయ్, కిరణ్ చారి, రాజు, వెంకటరెడ్డి, జగన్, శశాంక్ వర్మ, విమల్ వర్మ, విజయ స్వామి, ఉమా, గుర్పిత్ సింగ్, నరేష్, లక్ష్మారెడ్డి, ప్రవీణ్, సతీష్, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పిఏసిఎస్ అభివృద్ధికి కృషి చేస్తా



**డిసిసిబి చైర్మన్ కొత్త కురువ సత్తయ్య**

**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పిఏసిఎస్ అభివృద్ధికి కృషి చేస్తానని డిసిసిబి చైర్మన్ కొత్త కురువ సత్తయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు సకాలంలో అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి సొంత డబ్బుతో భవనాన్ని నిర్మించినందుకు అభినందించారు. పిఏసిఎస్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రవి గౌడ్ డైరెక్టర్లు సహకార సంఘం చైర్మన్లు, గుండాల సహకార సంఘం చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నరసింహులు, ఏజీఎం ప్రభాకర్ రెడ్డి సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరెవెల్స్ మరియు సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 28(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోని 21 డివిజన్ సాయి నగర్ స్మశాన వాటికలో నీరు లేక మరియు పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించి విన్నపించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా నూతన బోరెవెల్స్ మరియు సీసీ రోడ్డు మంజూరు చేయించి . నూతన బోరెవెల్స్ మరియు సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి . అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్ ఎం సి జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ షెక్ బిక్కన్ షా, మల్లికార్జున్, ప్రవీణ్, నిర్మల, యాదమ్మ, చంద్రకళ, లక్ష్మి, అంజాద్, రఫాత్, మురళి, మీడ శ్రీను, అఖిల్, రహీమ్, వాజిద్, రవి, శేఖర్, సంజీవ రెడ్డి, ఉప్పలయ్య, కార్తీక్, సంతోష్, శ్రవణ్, వీరబాబు, నారాయణా రెడ్డి, మధు, వెంకన్న, విజయ్ మరియు బస్తి వాసులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇంకొక్కరి జీవితంలో వెలుగులు నింపాలి


**పేద ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూన్ 29 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఎస్ ఈ ఏ యూత్ వింగ్ యువ ధ్వని, శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ బుధపూర్ణిమ (జిల్లా 320డి), క్లోవ్ డెంటల్ హాస్పిటల్, యువాన్ హెల్త్ లాబ్స్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు.. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆపద సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందని అన్నారు. అందుకు ప్రతిఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరానికి విస్తృత స్పందన లభించిందని, యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారని అన్నారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య బృందానికి, రక్తదాతలకు సత్కరించి వారికీ ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఏ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, ఏపీ ప్రసన్న, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, యువ ధ్వని కన్వీనర్ పవన్ తివారి, కో కన్వీనర్ శ్రీమతి యామిని కాళీమాత, సమన్వయకర్త శ్రవణ్ కశ్యప్ శ్రీవాస్తవ, ఎం ఎస్ ఎన్ మూర్తి, లక్ష్మి మోహన్, రాఘవ, శ్రీధర్ వట్టికోట, శశి పీసపాటి, పవన్, ఫణికుమార్, చందు కాళీమాత, శశి హరి, పవన్, జేస్వంత్, వరుణ్, బాలసుబ్రమణ్యం,యూత్ వింగ్, సీ సభ్యులు, తదితలులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మైలార్దేవుపల్లిలో మన్ కి బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**రాజేంద్రనగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన 123వ ఎపిసోడ్ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మి గూడా లోని బిజెపి సీనియర్ నాయకుడు అడికే రాజు నివాసంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ జోగు రవి,మంకీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ 1975 77 నాటి ఎమర్జెన్సీ దుశ్చర్యను గుర్తు చేశారని, ప్రజాస్వామ్యాన్ని న్యాయవ్యవస్థలు అణిచివేయడం ఎంత ప్రమాదకరమో ప్రజలకు వివరించారన్నారు. యోగ ప్రాముఖ్యత అంతర్జాతీయ యోగా దినోత్సవం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. ఆరోగ్యంగా ఉండేందుకు రోజువారి యోగ చేయాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. దేశంలో జరుగుతున్న అనేక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల గురించి వివరించినట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అడిగే మహేందర్, బాల శ్రీనివాస్ యాదవ్, జోగు విజయ్, జున్ను పవన్, శివ శంకర్, అరుణ్ కుమార్, ప్రేమ్ కుమార్, అభిలాష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం హెచ్ఎండి

**ఏ పార్కులో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించిన**

**ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ ఎండి ఎం బాలరాజు**



**కుత్బుల్లాపూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి)** వనస్థలిపురం హెచ్ఎండిఏ పార్కులో ఓనస్ నారోబోటిక్ హాస్పిటల్ ఎండి ఎం బాలరాజు ఆదేశాల మేరకు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఉచిత ఆరోగ్య శిబిరము (ఫ్రీ హెల్త్ క్యాంప్) నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో సుమారు 100 మంది పైగా పాల్గొని షుగర్ బిపి రక్త పరీక్షలు వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించబడ్డాయి. ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న వారికి శారీరక మానసిక వైద్య సమస్యలు ఉన్నచో ఓనస్ రోబోటిక్ హాస్పిటల్ వద్ద ఉచిత డాక్టర్ కన్సల్టెన్సీ వైద్య పరీక్షలు చేయబడతాయనీ మరియు అవసరమైన వారికి మందులపై ప్రత్యేక డిస్కౌంట్ ద్వారా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సేవలు ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ ఉప్పల్, తుక్కుగూడ ,చంపాపేట బ్రాంచ్ లలో ప్రజల ఆరోగ్యానికి అనుకూలమైన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి మరియు డాక్టర్ నరేష్ రాజేశ్వరి, దయానంద్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# త్రీవీలర్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లకే కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలి



**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కెకెసి చైర్మెన్ కౌశల్ సమీర్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, జూన్ 29 (ప్రజా జ్యోతి) :** ఆటో పర్మిట్లను త్రీ వీలర్ లైసెన్స్ కలిగిన ఆటో డ్రైవర్ మాత్రమే ఆన్ లైన్ లో అప్లై చేసుకునే అవకాశం కల్పించాలని అఖిల భారత అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్(కెకెసి) చైర్మెన్ కౌశల్ సమీర్ ఆదివారం రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ అలాగే ఫోర్ వీల్ లైసెన్స్ కలిగిన వారికి ఆటో పర్మిట్ కు అవకాశం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఎందుకనగా చాలామందికి ఫోర్ వీల్ లైసెన్స్ కలిగినా వారు కాబట్టి పూర్తిస్థాయిలో పర్మిట్లు ఫైనాన్సర్ చేతిలోకి వెళ్తాయన్నారు. ఈ విషయంపై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో త్రీ వీలర్ లైసెన్స్ కలిగిన వారికి మాత్రమే అవకాశం కల్పించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అదేవిధంగా ఇవ్వాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా త్రీ వీలర్ లైసెన్స్ కలిగిన వారికి మాత్రమే ఆటో పర్మిట్ ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన ఆటో డ్రైవర్ల అందరికీ పర్మిట్లు ఇచ్చి న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఫ్రీ బస్సు అమల్లోకి రావడంతో ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయాని గ్రహించి సీఎం రేవంత్ రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చించి ఆటో కార్మికులకు ఉపాధి చూపాలని జీవో 263 నెంబర్ తీసుకొచ్చారని తెలిపారు. ఆటో కార్మికులకు ఉచితంగా ఆటోలు పంపిణీ చేయాలని నిర్ణయించినందుకు కేసిసి నాయకుల తరఫున సీఎం రేవంత్ రెడ్డికి,

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, కేకేసి ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మలేష్, సామెల్, రామ్, పారుక్, సత్యనారాయణ, శరత్,నజీర్, ఉమర్, అజీమ్, అజిష్, సైద్ చావుస్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక వర్సిటీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్' కైవసం!



**జూబ్లీహిల్స్,జూన్29(ప్రజాజ్యోతి) :** డెక్కన్ అరేనాలో జరిగిన 2025 వర్సిటీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఎక్సలెన్సియా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ గార్డియంను ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మ్యాచ్ భారతదేశ పాఠశాల క్రీడల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఆట మొదట్లో గార్డియం ఆధిపత్యం చూపించినా, ఎక్సలెన్సియా పట్టుదలతో నిలబడి, మొదటి సగంలో గోల్స్ పడకుండా 0–0తో ముగించింది. సగం సమయం విరామంలో ఒక అద్భుతమైన వాతావరణం కనిపించింది %–% ప్రత్యక్షంగా విద్యార్థుల బ్యాండ్ ప్రదర్శన, స్వచ్ఛంద సంస్థలు పెట్టిన ఆహార స్టాల్స్, ఉత్సాహంగా ఉన్న ప్రేక్షకుల సందడితో స్టేడియం ఒక పండుగలా మారిపోయింది. ఆపై 58వ నిమిషంలో, నిమిష్ 30–యార్డ్ దూరం నుంచి కొట్టిన అద్భుతమైన షాట్ స్టేడియంను ఉర్రూతలూగించింది. ఆ ఒక్క గోల్‌తో ఎక్సలెన్సియా 1–0తో విజయాన్ని ఖాయం చేసుకుంది. చివరి విజిల్ మోగగానే, మూడు నెలల క్రితం క్వాలిఫైయర్స్ నుండి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఎక్సలెన్సియా ఛాంపియన్‌లుగా కిరీటం అందుకోగానే అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. మ్యాచ్ అనంతరం నిమిష్‌కు బ్యాలన్ డి'ఓర్ గోల్డెన్ బూట్ అవార్డులు లభించాయన్నారు.

# కార్మిక నాయకుడిగా ప్రజలకు పిజిఆర్ చేసిన సేవలు ఎనలేనివి

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 29 (ప్రజా జ్యోతి) :** సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి సేవలను స్మరిస్తూ గచ్చిబౌలి ఫ్లైఓవర్ అవుటర్ ఈ రింగ్ రోడ్ కి పి జె ఆర్ పేరు పెట్టినందుకు ఆదివారం బాలానగర్లోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిజె ఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడిగా పిజెఆర్ పేద ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న పీజేఆర్ సదా చిరస్మరణీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అభిమానులు, మహిళ నాయకురాలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాంబాల్ నాయకును పరామర్శించిన మాజీ మంత్రులు



**కేశంపేట జూన్ 29 ( ప్రజా జ్యోతి)** గోపియా నాయక్ కు నివాళులర్పించిన మాజీ మంత్రులు హరీష్ రావు శ్రీనివాస్ గౌడ్ కేశంపేట మండల పరిధిలోని ఏ క్లాస్ కం గ్రామ పరిధిలోని పోడగుట్ట తండాకు చెందిన ఎస్సీ ఎస్టీ సెల్ కమిషన్ మాజీ సభ్యుడు రాంబాలనాయక్ తండ్రి గోపియా నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గత వారం క్రితం మరణించాడు రాంబాలనాయక్ తండ్రి మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు శ్రీనివాస్ గౌడ్ ఆదివారం రాంబాల్ నాయకును పరామర్శించారు మాజీ ఎమ్మెల్యే ఎలగమొని అంజయ్య యాదవ్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జైపాల్ యాదవ్ ఆల వెంకటేశ్వర్ రెడ్డి పట్నం సురేందర్ రెడ్డి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎర్రోళ్ల శ్రీనివాస్ రాంబాల్నాయక్ తండ్రి గోపియా నాయక్ కు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులురవీందర్ యాదవ్ కడంపల్లి శ్రీనివాస్ గౌడ్ జగదీశ్వర్ గౌడ్ పల్లె నర్సింగరావు మురళీధర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫుట్ పాత్ ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారిపై

# చర్యలు తీసుకోవాలి

### మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్

### ప్రజా సమస్యలపై మైలార్దేవుపల్లి డివిజన్లో పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి)** ఫుట్ పాత్ ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు శుభోదయం కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ లోని సాయిబాబా నగర్, ఆదర్శనగర్, నర్సభాయ్ కుంట ప్రాంతాలను సందర్శించి అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలను నేరుగా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్, యూత్ అధ్యక్షుడు రఘు యాదవ్, నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సా బాయ్ కుంట అభివృద్ధి కొరకు 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పార్కు వాకింగ్ ట్రాక్ నిర్మించి అభివృద్ధి చేయాలని కోటి 15 లక్షలు విడుదల



చేసిన ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పూర్తి కాలేదన్నారు అలాగే ఉందన్నారు. కుట్ట ఇప్పుడు మురికి నీటితో నిండిపోయిందని దీంతో దోమలు ఈగలు చేరి పక్కనే ఉన్న కాలనీ ప్రజలందరూ అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. సాయిబాబా నగర్ నుండి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వరకు ఉన్న రహదారి పక్కన ఫుట్పాత్ ఆక్రమించి కొందరు వ్యాపారం చేసుకుంటున్న జిహెచ్ఎంసి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు, అక్కడ వెళ్లాలంటే ప్రజలకు ఎంతో ఇబ్బందులు గురవుతున్నారని అనేకమార్లు అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపను పోలేదన్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఫుట్పాత్ను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వాటిని కూల్చివేసి, ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకుంటే జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ డివిజన్ అధ్యక్షుడు రఘు యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, శ్రీకాంత్ రెడ్డి, రాము యాదవ్, సూర్యం, మల్లేష్, ఆనంద్, బాల్ రాజ్, మైసిరెడ్డి, రత్నం, రాజు, ప్రవీణ్, జగదీష్, కార్తీక్, సురేష్, ఈశ్వర్, వెంకటరమణ, క్రాంతి, అరుణారెడ్డి, సంగీత, మహేష్, పద్మ, పుష్ప, లావణ్య, మహాదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో నాలుగో పిల్లర్

### మీడియా... మీడియా సంస్థలపై దాడులు జరిగితే సహించేది లేదు

### మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి ఘటన ను తీవ్రంగా ఖండించిన ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, జూన్ 29 (ప్రజా జ్యోతి) :**మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి ఘటన ను తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంకా గవర్నమెంటు లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉందనే భ్రమలో ఉన్నట్లున్నారని, కెసిఆర్, కేటిఆర్, హరీష్ రావు మిమ్మల్ని మరో సారి హెచ్చరిస్తున్నానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కి ఒక చరిత్ర ఉంది, అనవసరంగా మా పార్టీ కార్యకర్తల ఎన్ ఎస్ యు ఐ నాయకులుకు చేతికి పని చెప్పొద్దని, మేమే తలుచుకుంటే టీ న్యూస్ ఛానల్, నమస్తే తెలంగాణ పేపర్ నడుస్తదా..? సమాజానికి నాలుగో పిల్లర్ మీడియా అలాంటి మీడియా సంస్థలపై దాడులు కరెక్ట్ కాదని అన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతో మంది ఫోన్లను ట్యాపింగ్ చేసి, ఇంత దుర్మార్గంగా వ్యక్తిగతంగా విషయాలను తెలుసుకోవడం అనేది దుర్మార్గమని, భార్యాభర్తలు ఏకాంతం ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేసి వారి సంసారాలను విడగొట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో సీరియస్ ఎంక్వయిరీ చేయించాలి అని కోరుకుంటున్నామని, అనవసరంగా కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయొద్దని అన్నారు

# మూడు అంగన్ వాడి కేంద్రంలో టీచర్స్ లేక అవస్థలు

### జీవన్గి అంగన్ వాడి చిన్నారులకు తిప్పలు

**బషీరాబాద్ జూన్29 ప్రజా జ్యోతి** మారుమూల గ్రామాల్లో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టికాహారాన్ని అందజేసే అంగన్వాడి పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పడమే కానీ చిన్నారులకు నాలుగు అక్షరాలు నేర్పదమని అంగన్వాడి టీచర్లను నియమించలేక పోతుంది, పాలకులు ,అధికారుల తీరు పట్ల ప్రజలు మండిపడుతున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యానందిస్తున్నాం, పౌష్టికాహారం ఇస్తున్నాం, అని ప్రకటనలకు మాత్రమే సరిపో తుంది, ఖాళీగా ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లను నియమించి చిన్నారుల విద్యా ప్రగతికి బాటలు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.





వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామం మూడు అంగన్వాడి కేంద్రాల్లో ఉన్నాయి కానీ మూడు అంగన్వాడి కేంద్రంలో టీచర్స్ లేక ఆయ్యాలతోనే అంగన్వాడి కేంద్రాలను నెట్టుకొస్తున్నారని గ్రామస్తులు, ప్రజలు చెబుతున్నారు. మొదటి అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసిన టీచర్స్ బదిలైపోయారు. రెండవ అంగన్వాడి కేంద్రంలో ఈనెలతో పదవి రిటైర్మెంట్ కావచ్చు, మూడు అంగన్వాడి కేంద్రాల్లో కూడా రిటర్మెంట్ అయ్యారు, ముందే రెండు అంగన్వాడి కేంద్రాల్లో ముందుగానే అంగన్వాడి టీచర్స్ ఖాళీ పోస్టులు ఉన్నాయి, అయినా ఆ కేంద్రాల్లో అధికారులు ప్రత్యామ్నాయం టీచర్లను ఎవరు ఏర్పాటు చేయలేకపోయారు స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు అంగన్వాడి కేంద్రాలను ఆయ్యాలే నడిపిస్తున్నారు, ఈ అంగన్వాడి కేంద్రాల్లో ఖాళీలు భర్తీ చేయలేకపోతే ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించినట్టు అంగన్వాడి కేంద్రాల్లో టీచర్స్ ను నియమిస్తే బాగుంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.

**పిల్లలకు చదువు చెప్పే వారి లేరు**

మా జీవన్గి గ్రామంలో మూడు అంగన్వాడి సెంటర్లు ఉన్నాయి కానీ మూడు అంగన్వాడి కేంద్రాల్లో టీచర్స్ లేక రెండు సంవత్సరాల నుంచి అవస్థలు పడుతున్నాం మా చిన్న పిల్లలను పంపిస్తే నాలుగు అక్షరాలు నేర్పేందుకు ఎవరు లేరు కొత్త టీచర్లు వస్తారని ఎంతో ఎదురు చూశాము ఏమి ఫలితం లేదు ఆయ్యాలతొ రెండు అంగన్వాడి కేంద్రాలను నెట్టుకొస్తున్నారు. ఇదేవిధంగా కొనసాగితే విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతుంది, చిన్నారులకు విద్యాపరమైన బోధన జరగకపోతే విద్యార్థి తల్లిదండ్రు అంగన్వాడి కేంద్రానికి పంపడానికి ఆసక్తి చూపడం లేదు చేసేదేమీ లేక అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపుతారని అన్నారు. టీచర్లే లేకపోతే పిల్లలకు చదువు ఎవరు చెబుతారు ఇప్పటికైనా ప్రభుత్వము కొత్తగా రిక్రూమెంట్ చేయకున్నా ,టీచర్ ట్రైనింగ్ లేదా డిగ్రీ చేసిన వారితో విద్యా వాలంటరీగా అంగన్వాడి కేంద్రంలో బోధన కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు, లేదా ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ ద్వారానన్న అంగన్వాడి టీచర్స్ ను భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఎనుముల బాలకృష్ణ జీవన్గి గ్రామం, బషీరాబాద్ మండలం, వికారాబాద్ జిల్లా. ఇట్టి విషయంపై సిడిపిఓ అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించగా ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ ఇవ్వగానే జీవన్గి అంగన్వాడి సెంటర్లో మూడు కాళీ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పక్కన ఉన్న గ్రామం అంగన్వాడి టీచర్స్ కు ఇన్చార్జి పదవి బాధ్యతలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

# మొబైల్‌కు దూరంగా ఉంటే విద్యార్థులు లక్ష్యాలను సాధిస్తారు

### అవోప రాష్ట్ర అధ్యక్షులు శంకర్ సూచన




**కూకట్ పల్లి, జూన్ 29 (ప్రజా జ్యోతి) :** అవసరానికి తగ్గట్లు మొబైల్ వాడాలని, మొబైల్స్ వాడకం తగ్గిస్తే విద్యార్థుల లక్ష్యాలను సాధిస్తున్నారని ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోప) రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2024..25 కు గాను మేడ్చల్ జిల్లా కు చెందిన ఆర్యవైశ్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 150 మంది విద్యార్థుల కు మేడ్చల్ జిల్లా అవోపా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలను అభినందించారు. ఈ సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి పి.ఏం.ఏం పాఠశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి అవోపా రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిధిగా హాజరై జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, కోశాధికారి సతీష్ ల చేతుల మీదుగా శంకర్ విద్యార్థుల కు పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం విద్యార్థులు నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయమన్నారు. నిత్యం విద్యార్థులు ఉదయం 5 గంటలకు బ్రహ్మ ముహూర్తంలో లేవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల అలవాట్లను తల్లిదండ్రులు ప్రతిక్షణం గమనించాలన్నారు. తప్పుదారిలో ప్రవర్తిస్తున్నారన్న అనుమానం కలిగితే వారిని సన్మార్గంలో పెట్టాల్సిన అవసరముందన్నారు. ప్రతి విద్యార్థి తనకు తాను అన్ని రంగాల్లో మొట్టమొదటి స్థానంలో ఉండాలని సంకల్పించుకొని ఆ సంకల్పాన్ని నెరవేర్చుకునే విధంగా వారి వారి ప్రవర్తనాలను మార్చుకోవలన్నారు. కార్యక్రమంలో ఆవోప రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప ఆర్యవైశ్య సంఘం, రాష్ట్ర జిల్లా అవొప సభ్యులు కట్టా రవికుమార్, పార్శి ప్రకాష్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా ,రమేష్ కుమార్ గుప్తా, రఘువంశి, నవీన్, వినయ్ తో పాటుగా ఆర్యవైశ్య ప్రముఖులు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లాలోని నియోజకవర్గాల యూనిట్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఓరుగంటి నరేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలు




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ ఆలయ ధర్మకర్త ఓరుగంటి నరేష్ గుప్తా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి ఈసందర్భంగా చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి నరేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్ మద్ది చైతన్య రెడ్డి మొదలగు వారు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మృత్యుంజయ స్వామి

### 38 సంవత్సరాల అనంతరం నేడు పదవి విరమణ

### శుభాకాంక్షలు చెప్పిన పలువురూ ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు



**తాండూర్ జూన్ 29 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి చెందిన మృత్యుంజయ స్వామి తొలిసారిగా 1989వ సంవత్సరంలో బషీరాబాద్ మండలం గొటిగా ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. అక్కడ సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు నిర్విరామంగా ఉపాధ్యాయుడిగా సేవలందించారు. తదుపరి తాండూర్ మండలం గౌతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన ఆయన (లెక్కల మాస్టర్ )గా విధుల్లో చేరారు. ఇక్కడి పాఠశాలలో 7 సంవత్సరాల పాటు విధులు నిర్వహించాడు. తదుపరి 2003వ సంవత్సరంలో తాండూరు పట్టణంలోని నంబర్ వన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించారు. ఇక్కడ స్కూల్ అసిస్టెంట్ గా 8 సంవత్సరాల పాటు లెక్కల మాస్టారు (మ్యాథ్స్)గా విధులు నిర్వహించిన మృత్యుంజయ స్వామి గెజిటెడ్ గా పదోన్నతి పొంది పెద్దేముల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. 2009 జనవరి 30 నుంచి 15 జూలై 2015 వరకు అక్కడ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన మృత్యుంజయ స్వామి తాండూర్ మండలం జిన్ గూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. 10 జులై 2015 నుంచి 30 జూన్ 2025 వరకు బాధ్యతలు నిర్వహించి నేడు పదవి విరమణ పొందనున్నాడు. అనేక సార్లు మండల విద్యాధికారిగా బాధ్యతలు పొందే అవకాశం వచ్చినప్పటికీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు తీసుకోవడమే ఉత్తమమని జిల్లా పరిషత్ పాఠశాలలో సేవలందించారని పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేవీ యూత్ స్పోర్ట్స్ కంపెనీకి ముగ్గురు హైదరాబాద్ యువ సెయిలర్ల ఎంపిక

హైదరాబాద్, జూన్ 29 (ప్రజా జ్యోతి) : చిన్ననాటి విషాదాలను, పేదరికాన్ని జయించి సెయిలింగ్‌లో అద్భుత ప్రతిభను కనబరిచిన ముగ్గురు తెలుగు యువకులు నవీన్, సాత్విక్ ధోకి, రిజ్వాన్ మహమ్మద్ భారత నౌకాదళంలో చేరనున్నారు. గోవాలోని నేవీ యూత్ స్పోర్ట్స్ కంపెనీ(ఎంవైఎస్సీ)కి ఎంపికయ్యారు. 13 ఏళ్ల నవీన్ ప్రకాశం జిల్లాలోని లక్ష్మప్ప గ్రామానికి చెందినవాడు. ఆరేళ్ల వయసులో తల్లిదండ్రులను కోల్పోయి, తప్పిపోయి సికింద్రాబాద్ రైల్వే పోలీసులు, ఆపై చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా తార హోమ్ అనే అనాథ శరణాలయానికి చేరుకున్నాడు. సాత్విక్ కు 14 సంవత్సరాలు వరంగల్ జిల్లాలోని ఎర్రవల్లి గ్రామం నుంచి వలస వచ్చిన కుటుంబానికి చెందినవాడు. అతని తండ్రి హైదరాబాద్ మోండా మార్కెట్‌లో కూలీగా, తల్లి ఓ ఇంటి పనిమనిషిగా కుటుంబాన్ని పోషిస్తున్నారు. 15ఏళ్ల రిజ్వాన్ మహమ్మద్ ప్రస్తుతం దేశంలోనే నెం.1 సెయిలర్‌గా ఉన్నాడు. హైదరాబాద్‌లోని పాట్టిగడ ప్రాంతంలో ఒక చిన్న గుడిసెలో నివసించే రిజ్వాన్ ఏడేళ్ల వయసులో తండ్రిని కోల్పోయాడు.

అతని తల్లి యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్‌లో వంట మనిషిగా పనిచేస్తుంది. ఈ ముగ్గురు యువకుల ప్రస్థానంలో యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(వైసీహెచ్) కీలక పాత్ర పోషించింది.



ఆరేళ్ల నవీన్ తప్పిపోయి అనాథ శరణాలయం 'తార హోమ్'కు చేరుకున్నప్పుడు, వైసీహెచ్ అతన్ని గుర్తించి సెయిలింగ్ శిక్షణ కోసం ఎంపిక చేసింది. నవీన్ లాగే, పేద కుటుంబాల నుంచి వచ్చిన సాత్విక్, రిజ్వాన్ కూడా వైసీహెచ్ మార్గ దర్శకత్వంలోనే శిక్షణ పొందారు. కోచ్ సుహీమ్ షేక్ పర్యవేక్షణలో ఈ యువకులు సెయిలింగ్‌లో కఠోర శిక్షణ తీసుకున్నారు.

## అధికారం కోల్పోయినందుకే మీడియాపై దాడి

### 10 సంవత్సరాలుగా తెలంగాణను విధ్వంసం చేసింద్రు

### చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా



చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి): అధికారం కోల్పోయి నందుకే మీడియాపై దాడి చేయిస్తున్నారని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. మహా టీవీ ఛానల్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి సంఘటన సభ్య సమాజంలో తలదించుకునేలా ఉన్నాయని, పత్రికా స్వేచ్ఛను హరిస్తే వాస్తవాలు వెలుగులోకి ఎలా వస్తాయని, వాస్తవాలను ప్రజలకు తెలియజేసే మీడియాపై దాడులు చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. ప్రతిపక్ష హెూదాలో ఉన్న నాయకులు ప్రధాన పక్షానికి మంచి సలహాలు సూచనలు ఇచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పాటుపడాలి కానీ,వార్తా ప్రసార కథనాలను అడ్డంపెట్టుకుని మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన ప్రశ్నించారు. అధికారం పొయ్యి ఏం చేయాలో తోచక ఈ దాడులు చేయిస్తున్నారని అన్నారు. పోలీసు యంత్రాంగం దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మహమ్మద్ చాన్ పాషా ఆగ్రహం వ్యక్తం చేసారు.

## భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,




ధారూర్ జూన్ 29(ప్రజా జ్యోతి ) ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన రిపోర్టర్ శేఖర్,కోట్ పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి మరణించడంతో వారి వారి నివాసాలకు వెళ్లి,భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు కే,వేణుగోపాల్ రెడ్డి, ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, కోట్పల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు ఘన సన్మానం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు..



తిరుమలగిరి జూన్ 29 (ప్రజా జ్యోతి) కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది పూర్తయిన సందర్భంగా బొల్లారంలోని రిసాల బజార్లో గల షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రోటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ను ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రజలందరికి నిత్యం అందుబాటులో ఉంటారని ఎవరైనా ఆయనను కలిసి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంటుందని సంతృప్తి వ్యక్తం చేశారు.గణేష్ అన్నా అంటే తాను ఉన్నానని అందరి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటారని ఇలాంటి ఎమ్మెల్యే ఉండటం తమ అదృష్టం అని బొల్లారం వాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజాసేవ చేసుకునే అవకాశం కల్పించిన కంటోన్మెంట్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.నియోజకవర్గ ప్రజలకు ప్రతిక్షణం అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరిస్తు కంటోన్మెంట్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కంటోన్మెంట్ కు నిధులు కూడా వేగంగా మంజూరు అవుతున్నాయని ఆయన కంటోన్మెంట్ అభివృద్ధి పట్ల చూపిస్తున్న చొరవకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ కదిర్వన్,మాజీ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మాజీ బోర్డు సభ్యులు లోకనాథ్,నాయకులు ఉదయ్,రామన్,పిడి అశోక్,ప్రీతిరాజ్,భీం రావు,ఉదయ్ కుమార్,కెజి రాజు,రవి,అశోక్ కుమార్,ఉమేష్,హయత్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఛైర్మన్ రాజేందర్ రెడ్డికి మాతృమూర్తి వియోగం

### అంత్యక్రియలకు హాజరైన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



యాచారం, జూన్ 29 (ప్రజాజ్యోతి): పిఎసిఎస్ ఛైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డికి మాతృవియోగం కలిగింది. గనుగల్ లో గ్రామంలో రాజేందర్ రెడ్డి తల్లి తోటి రెడ్డి యాదమ్మ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. స్థానిక బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అంత్య క్రియలకు హాజరయ్యారు. యాదమ్మ భౌతిక దేహానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజేందర్ రెడ్డిని అతని కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. ఆపద కలిగిన సమయంలో అధైర్యం వహించి ధైర్యాన్ని కోల్పోకూడదని నిబ్బరం కలిగి ఉండాలని కిషన్ రెడ్డి కుటుంబీకులను ఓదార్చారు. కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మెన్ సత్తు వెంకటరమణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాశ భాష, పీ ఎ సి ఎస్ వైస్ ఛైర్మెన్ కారింగు యాదయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఆనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చే

# దస్ పైసా కా పోస్ట్కార్డు ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి,జూన్ 29 (ప్రజాజ్యోతి):** 'పోస్టుకార్డు' ఒకప్పుడు ఎంతగానో ప్రాచుర్యంలో ఉండేది. స్నేహితులు, బంధువులు,ఇతరత్రా ఆత్మీయ పలకరింపులు ఈ కార్డు ద్వారానే జరిగేవి. కాలం మారింది. ఈ ఆధునిక కాలంలో అంతా వాట్సాప్ ద్వారానే జరుగుతుంది. ఈ పోస్టుకార్డును ఇతివృత్తంగా తీసుకొని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్,రచయిత,కెప్టెన్ ఎస్ఎన్ అహ్మద్ 'దస్ పైసా కా పోస్ట్కార్డు' పేరుతో ఒక పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని ముఖ్య అతిథి నటుడు, దర్శకుడు వినయ్ వర్మ, అతిథి బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా బేగంపేటలో ఉన్న ది ప్లాజా హోటల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ వర్మ మాట్లాడుతూ... అహ్మద్ తన పుస్తకం గురించి చెప్తుంటే అది నన్ను చేతితో రాసిన ఉత్తరాల రోజులకు తీసుకెళ్లిందన్నారు. నా చిన్ననాటి రోజులు, నానమ్మ తన ఉత్తరాలు రాయమని అడిగిన విషయాలు గుర్తుకు వచ్చాయన్నారు. మీరు ఎలా ఉన్నారు?'అనే చిన్న చిన్న మాటలే అయినా,ఆ ఉత్తరాల్లో ఎంతో మమకారం,ఆశ, ప్రేమ నిండి ఉండేవన్నారు. చివర్లో ఆమె సంతకం పెట్టేదన్నారు. అప్పుడే ఉత్తరాలు రాయడం అలవాటు అయిందన్నారు. ఆ రోజులు విలువైన జ్ఞాపకాలుగా ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. దస్ పైసా కా పోస్ట్కార్డు ఈ రోజుల్లో ఎంతో ప్రాధాన్యతను కలిగిన పుస్తకమన్నారు. ఇప్పటి వేగవంతమైన వాట్సాప్ సందేశాలతో పోలిస్తే, అప్పటి ఉత్తరాలు హృదయాలను కదిలించేవన్నారు. సమాచార సాంకేతికత అత్యంత వేగంగా పెరిగిన ఈ యుగంలో మనషుల మధ్య దూరం మాత్రం పెరిగిపోతూనే ఉందన్నారు. ప్రస్తుతం పుస్తకాలు చదవడం, నాటకాలు చూడడం లాంటి అభిరుచులు తగ్గిపోతున్నాయని చెప్పారు. ఈ సమయంలో ఈ పుస్తకాన్ని తీసుకురావడం నిజంగా ఒక సాహసమే అన్నారు. ఈ పుస్తకం శీర్షికే మన మదిలో మర్చిపోయిన భావోద్వేగాలను మళ్లీ జ్ఞప్తికి తెస్తుందన్నారు. డిజిటలైజేషన్ మన జీవన శైలిని వేగవంతం చేసిందన్నారు. కానీ, మానవ సంబంధాలు అంతంత మాత్రమేనన్నారు. ఈ పుస్తకం మనం కోల్పోయిన విషయాలను గుర్తు చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా సంజనా షా మాట్లాడుతూ అహ్మద్ రచనలో అరుదైన మాయాజాలం ఉందన్నారు. ఇది మనల్ని గడచిన కాలంలోకి తీసుకెళ్తుందన్నారు. ఆయన కథలు కేవలం జ్ఞాపకాలు మాత్రమే కావన్నారు. అవి సమాజంపై ప్రభావం చూపే సందేశాలు కూడా అన్నారు.

# జిల్లా అభివృద్ధికి అంశాల వారీగా సమస్యలు తీసుకుని ప్రజా ప్రతినిధులకు నివేదిద్దాం


## డిస్టిక్ డెవలప్మెంట్ ఫోరం సభ్యుల తీర్మానం

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 29(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అంశాల వారిగా సమస్యలను తీసుకొని జిల్లా ప్రజాప్రతి నిధులకు, అధికారులకు నివేదించాలని,సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కార్యాచరణను చేపట్టాలని వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం( వి ఢి ఢి ఎఫ్ ) సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం వికారాబాద్ సంకల్ప విద్యాపీఠం ఆడిటోరియంలో వికారాబాద్ జిల్లా అభివృద్ధి పై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వి.ఢి.ఢి.ఎఫ్. అధ్యక్షులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ మన్నె గూడ వరకు ఏర్పాటు అవుతున్న రీజినల్ రింగ్ రోడ్(ఆర్ ఆర్ ఆర్)కు కనెక్ట్ చేస్తూ వికారాబాద్ కు అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వికారాబాద్ పట్టణంలోని ప్రధాన కూడల్లు ఎన్టీఆర్ చౌరస్తా, బీ జే ఆర్ చౌరస్తా, ఎమ్ ఎస్ టి చౌరస్తల విస్తరణ చేపట్టాలని, ఎన్టీఆర్ విగ్రహాన్ని కొద్దిగా హైద్రాబాద్ వైపు జరిపి ప్రధాన చౌరస్తాను రౌండ్ గా తీర్చిదిద్దాలని, చౌరస్తాలలో సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఫోరం వ్యవస్థాపక సభ్యులు, రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలకు కారణం అవుతున్న పోలీస్ అకాడమీ- మన్నెగూడ జాతీయ రహదారి( ఎన్ ఎచ్ 163) పనుల ను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో త్వరలో దీనిపై కార్యాచరణను తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వెంకటరత్నం, శ్రీశైలం లు మాట్లాడుతూ జిల్లా ప్రజల చిరకాల కోరిక అయినా గ్రామీణ విశ్వవిద్యాలయం ఒకటి వికారాబాద్ లో ఏర్పాటు చేయాలని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. వ్యాపార వర్గాల తరపున కే.విజయ కుమార్ మాట్లాడుతూ అనంతగిరి అభివృద్ధి కి చర్యలు తీసుకోవడం లేదని, ఎవరు అధికారంలోకి వచ్చినా మాటలకే పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే అనంతగిరి ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో న్యాయవాదులు అశోక్, ఆనంద్ గౌడ్ లు మాట్లాడుతూ వెనుకబడిన వికారాబాద్ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని,ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు లేని జిల్లాగా మిగిలి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను జిల్లాలో వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఫోరం ప్రతినిధులు దేవదాస్, మాణిక్ రెడ్డి, మారుతి, ఫ కృ ధీ న్ లు మాట్లాడుతూ వికారాబాద్ కు పలు రైల్వే గేట్లు తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తోన్నాయని, ముఖ్యంగా అనంతగిరి, రామయ్య గూడ,గంగారం మార్గాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం చేపట్టా లని కోరారు. పరిగి నియోజకవర్గ ప్రతినిధి నగే ష్,రాము మాట్లాడుతూ వికారాబాద్- కృష్ణ రైల్వే మార్గాన్ని చేపట్టాలని,జిల్లా లో యువత కోసం నైపుణ్యాభి వృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి రెడ్డి, మహేష్ లు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థలు అన్నింటినీ మంజూరైన చోటనే నడపాలని, స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. సమావేశం లో వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఫోరం చేసే ప్రతి కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని,అంశాల వారిగా కార్యాచరణను తీసుకొని జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు నివేదిస్తూ ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఉద్యోగ సంఘాల తరపున ఆకుల నంద కుమార్, మహిళా సంఘాల తరపున గీతా,, రామచందర్, సామాజిక కార్యకర్త పలుమద్ది శీను, శాంత్ కుమార్, దళిత సంఘాల నాయకులు పి.అనంతయ్య,అధ్యాపకులు జగన్నాథం తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ ముద్దం...



**కంటోన్మెంట్/సికింద్రాబాద్ జూన్ 29 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ గంగపుత్ర సంఘం ఆద్వర్యంలో ఆదివారం ఆషాడం మాసం మహంకాళి అమ్మవారికి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా గంగపుత్ర సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం కాలనీలోని నెలకొన్న చిన్న చిన్న సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలలో నెలకొన్న వారి సమస్యలను వీలైనంత త్వరలోనే పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు జనార్ధన్,జనరల్ సెక్రెటరీ శివకుమార్,రాజు,శంకర్,పెంటయ్య, శ్రీనివాస్, బాలకృష్ణ,శ్రీనివాస్,ముత్యాలు,బిక్షపతి,మాధవరావు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్.

## వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్,





**ధారూర్ జూన్ 29(ప్రజా జ్యోతి )** వికారాబాద్ జిల్లా ధారూర్ లో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు,ధారూర్ పోలీసులు,కేంద్ర సాయుధ బలగాలు.(రాపిడ్ యాక్షన్ పోర్స్) ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు,శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో పోలీసులు,కేంద్ర సాయుధ బలగాలచే పోలీస్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ప్రారంభమై గ్రామం లోని ప్రధాన రహదారిలో నిర్వహించారు. ఈ సందర్బంగా వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ...... ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఉండాలని ఏదైనా సమస్యలు వస్తే పోలీస్టేషన్ ని పోలీసులను ఆశ్రయించాలని అన్నారు. తప్పు చెయ్యనప్పుడు ఎవరికి తలవంచనవసరం లేదని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,ధారూర్ సిఐ రఘు రాములు,ధారూర్ ఎస్ఐ,బి. అనిత, ఏఎస్ఐలు సంగమేశ్వర్,అంజాద్, సంజీవరావు,పోలీస్ సిబ్బంది,ఆర్ఏఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.